www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

బుధవారం

19 మార్చి 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003







4లో

- తొమ్మిది నెలల నిరీక్షణకు తెర
- 8 రోజుల మిషన్.. 9 నెలల హైటెన్షన్
- అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ల్యాండైన సునీతా విలియమ్స్
- విజయవంతంగా భూమ్మీదకు సునీత, ఆస్ట్రోన్యాట్ ఫ్లోరిడా తీరం సముద్ర జలాల్లో దిగిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక
- అత్యంత ఉత్కంటగా సాగిన చివరి 7 నిమిషాలు
- ఈ రోజు ఉ.3.27 గంటలకు భూమికి చేరిన సునీతా
- క్రూ డ్రాగన్ వ్యోమనౌక దగ్గరకు వచ్చిన నాసా శాస్త్రవేత్తలు
- క్రూ డ్రాగన్ సేఫ్ ల్యాండిగ్‌తో నాసా శాస్త్రవేత్తల సంబురాలు

# సేఫ్ ల్యాండింగ్

### క్రూ 10 మిషన్ సక్సెస్



## కొండగట్టులో భక్తుల రద్దీ

5లో

## ఆమోదం.. ఆనందం

- ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ గ్రీన్ సిగ్నల్
- పీఆర్, మున్సిపల్, పంచాయత్ రాజ్, న్యాయశాఖలకు చెందిన నాలుగు బిల్లులకు ఆమోదం
- 18 మంది సభ్యులతో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు
- మండలిలో బీసీ బిల్లుపై చర్చ

2లో

2 కలంజ్యోతి
బుధవారం 19.03.2025 General News



## అసెంబ్లీ ఎదుట బీజేపీ ఎమ్మెల్యేలు నిరసన..

అసెంబ్లీ ఎదుట బీజేపీ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. బీజేఎల్పీ నేత ఏలేటీ మహేశ్వర్ రెడ్డిని అసెంబ్లీకి రానివ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ..అసెంబ్లీ ఎదుట బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఆరు గ్యారంటీల పేరు చెప్పి గద్దెనెక్కి, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా వైఫల్యాన్ని అసెంబ్లీ సాక్షిగా బీజేపీ ఎమ్మెల్యేలు నిలదీశారని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న బీజేపీ ఎమ్మెల్యేల ధాటిని తట్టుకోలేక నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని అసెంబ్లీకి రానివ్వకుండా అడ్డుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ.. అసెంబ్లీ ఆవరణలో బైఠాయించినట్లు చెప్పారు. కాగా.. శాసన సభ సమావేశాలకు వస్తున్న క్రమంలో బీజేవైఎం శ్రేణుల ఆందోళనకు మద్దతు తెలిపిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మార్గమధ్యంలో పోలీసులు అరెస్ట్ చేసి తరలించారు. ప్రజల పక్షాన పోరాడుతూ, వారికిచ్చిన హామీలను నెరవేర్చాలంటూ రేవంత్ రెడ్డి చేతగాని తనాన్ని బట్టబయలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఊపిరాడనివ్వకుండా చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రానివ్వడం లేదన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలకు మాట్లాడే సమయం ఇవ్వకుంటే తమ ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకత పోతుందని ఇలా చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పిట్ట బెదిరింపులకు బీజేపీ నాయకులు భయపడతారని అనుకోవడం కాంగ్రెస్ వెర్రితనమన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని బీజేపీ నాయకులు ఎండగడతూనే ఉంటారని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా కాంగ్రెస్ పై బీజేపీ పోరాటం చేస్తూనే ఉంటుందని ఏలేటి అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్ బాబు, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న సీఎం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని మరోసారి నిరూపించిందని ఇల్లంతకుంట మండల మాజీ ఎంపీపీ, బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు గుడిసె ఐలయ్య అన్నారు. బీసీలందరూ ఐక్యంగా ఉన్నందుకు ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ తరపున, బీసీ మండల కుల సంఘాల నాయకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు. మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మీడియా ఆయన మాట్లాడారు. సమావేశంలో బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కునబోయిన బాలరాజు, తీగల పుష్పలత నాగయ్య గౌడ్, ఒగ్గు రమేష్, కాతమల్లేశం, గౌడుగు నర్సయ్య, ముత్యం అమర్, యాస తిరుపతి, జంగిటి కొమురయ్య, గుండా వెంకన్న, గంగధర కిష్టయ్య, బత్తిని నారాయణ, దోమ్మాటి సంతోష్, సారా నారాయణ, రాములు, పర్శరాం, మల్లేశం, పర్సఅయిలయ్య, వోల్లాల రమేష్, కిసరి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆమోదం.. ఆనందం

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ గ్రీన్ సిగ్నల్



**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఎస్సీ వర్గీకరణ బిల్లుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో అన్ని పార్టీలు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం సంపూర్ణ మద్దతు పలికాయి. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ.. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. ఇక, సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహా మంగళవారం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టారు. ఇందులో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల సభ్యులు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలంగాణ పంచాయతీ రాజ్ అమెండ్మెంట్ బిల్ ను 2025ను సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సభలో ప్రవేశపెట్టిన తెలంగాణ ఛారిటబుల్, హిందూ సంస్థల సవరణ బిల్లును ఆమోదించారు. వీటితో పాటు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ అమెండ్మెంట్ బిల్లు 2025, తెలంగాణ మున్సిపాలిటీ అమెండ్మెంట్ బిల్ 2025ను సభలో ప్రవేశ పెట్టగా వాటికి సభ ఆమోదం తెలిపింది. వీటితో పాటు మండలిలో వృద్ధాప్య పింఛన్ పథకం అమలు, రాష్ట్రంలో మహిళా శక్తి కాంటీన్ల ఏర్పాటు, ఫోర్త్ సిటీ, ఒగ్గుకథ కళాకారుల కోసం సమాఖ్య, హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం, రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి, మైనార్టీ వర్గాల కోసం



ఉప ప్రణాళిక, మూసీనది పునరుజ్జీవ ప్రాజెక్టు, గిరిజన సంక్షేమ శాఖలో పండిట్, పీఈటీ పోస్టుల అప్ గ్రేడేషన్ అంశాలపై చర్చ అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఈ నెల 17న శాసనసభలో ఆమోదం పొందిన బీసీలకు విద్యా ఉద్యోగాలు, రాజకీయ రిజర్వేషన్ పై రెండు బిల్లులను మంత్రి పొన్నం ప్రభాకర్ శాసనమండలిలో ప్రవేశపెట్టారు. గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు బిల్లును బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో చర్చించి.. సభ్యుల ఆమోదం కోరారు.

### 18 మంది సభ్యులతో వైటీడీ బోర్డు

యాదగిరిగుట్ట దేవస్థానానికి ఆలయ పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 18 మంది సభ్యులతో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు ఉంటుందని, వీరి పదవీ కాలం రెండు సంవత్సరాలుగా పేర్కొన్నారు. కాగా.. బోర్డు ఛైర్మన్ కు, సభ్యులకు ఎలాంటి జీతభత్యాలు ఉండవని, డీఏలు మాత్రం ఉంటాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆలయ ఈవోగా ఐఏఎస్ అధికారి ఉంటారని వెల్లడించారు. బోర్డు బడ్జెట్ ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని.. బోర్డు ఆధ్వర్యంలో, యాదగిరిగుట్టలో విద్యాసంస్థలను, ఆధ్యాత్మిక పాఠశాలలను నెలకొల్పి, నిర్వహించవచ్చునని తెలిపారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన




తెలంగాణ శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వినూత్న నిరసన తెలిపారు. 18 ఏళ్లు పైబడిన చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆందోళన చేపట్టారు. ఎలక్ట్రిక్ స్కూటర్ పోలిన ఫ్లకార్డ్స్ తో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా హామీలు అమలు చేయకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆందోళన బాట పట్టారు. మహిళలకు ఇచ్చిన హామీని విస్మరించిన కాంగ్రెస్ పార్టీ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మొండి వైఖరి నశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. 'సిగ్గు సిగ్గు కాంగ్రెస్ పార్టీ' అంటూ కాంగ్రెస్ వైఖరిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఎండగట్టారు. సోమవారం కూడా మండలి ఆవరణలో మిర్చి రైతులను ఆదుకోవాలని మిర్చి దండలు మెడలో వేసుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు.



# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్



**కలంజ్యోతి, నిర్మల్ :** పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పకడ్బం దీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 9129 మంది విద్యార్థుల కోసం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల ప్రశ్న, సమాధాన పత్రాల తరలింపు సమయంలో పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహిం చాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు పరచాలని, పటిష్ఠ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడలు లేని పరీక్ష కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆయా మార్గాల్లో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆదే శించారు. ప్రభుత్వ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, పరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షలను రాయబోవు విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేసే విధంగా వారిలో మానసిక స్థైర్యం నింపాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ పి.రామారావు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డీఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ శాఖ డీఈ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారులు పద్మ, లింబాద్రి, ప్రవీణ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆస్పత్రిలో కలెక్టర్ తనిఖీ

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.ల పై ఆరా తీశారు. ఆరోగ్య మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్షలను థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆవరణలో ఉన్న పాత భవనాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసుధన్ ఆస్పత్రి సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# పే స్కేల్ అమలు చేయాలి

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మూడు నెలలుగా వేతనాలు రాక కుటుంబాలను పోషించలేక ఫీల్డ్ అసిస్టెంట్లు కొట్టుమిట్టాడుతున్నారు. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న పట్టించుకోని ప్రభుత్వాలు ఇప్పటికైనా తమని ఆదరించాలని కోరుతున్నారు. అసెంబ్లీలో చర్చించి ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లుకు ఇచ్చిన హామీ మేరకు పే స్కేల్ ప్రకటించాలని కోరారు. జీతాలు వేతనాలను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెలా ఒకటో తారీకు వచ్చే విధంగా చూడాలని ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మండల యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు, మండల అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను పూర్తి చేయాలి

## కలెక్టర్ కుమార్ దీపక్



**కలంజ్యోతి, మంచిర్యాల :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన మెటీరియల్ కంపోనెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, డిప్యూటీ ఈఈలు, ఎఇలతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 43 కోట్ల రూపాయల వ్యయంతో మెటీరియల్ కంపోనెంట్ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు 22 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో సి.సి. రోడ్లు, గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాలు, పాఠశాలల ప్రహరీగోడలు, పశువుల పాకలు, మేకల షెడ్లు, ఇంకుడు గుంతలు, నర్సరీలు తదితర పనులు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2 వేల 50 పనులు మంజూరు కాగా, ఇప్పటి వరకు 1 వేయి 617 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను ఈ నెల 20వ తేదీ లోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# త్రీఫేజ్ సౌకర్యం కల్పించండి

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా మామడ మండలం వాస్తాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంపూర్ ఆదివాసి గూడెంకి త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి పెంబి మండలం నుండి సింగిల్ ఫేస్ విద్యుత్ ఉందని, దీంతో పంటలు సాగు చేసేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాపోయారు. స్పందించిన డీసీసీ అధ్యక్షులు వెంటనే విద్యుత్ డీఈ నాగరాజుతో మాట్లాడారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్తు ఏర్పాటు చేయాలని కోరారు.

కలంజ్యోతి
బుధవారం 19.03.2025 General News

# సేఫ్ ల్యాండింగ్

కలంజ్యోతి ప్రతినిధి : తొమ్మిది నెలల నిరీక్షణ.. కోట్లాది మంది ప్రార్థనలు.. నాసా శాస్త్రవేత్తల అవిరళ కృషి.. ఎలాన్ మస్క్ 'స్పేస్ ఎక్స్' తోడ్పాటు.. ఎట్టకేలకు భారత సంతతికి చెందిన నాసా ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్, విల్మోర్, మరో ఇద్దరు వ్యోమగాములు భువికి తిరిగొచ్చారు. క్రూ 10 మిషన్ ల్యాండింగ్ తర్వాత వ్యోమగాములను హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు. సుదీర్ఘ కాలం స్పేస్‌లో ఉండడం వల్ల ఆస్ట్రోన్యాట్స్ కు పలు ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండడతో అక్కడే వారికి కొన్ని రోజులు పాటు వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేయనున్నారు. దీంతో తన మూడో అంతరిక్ష యాత్రను సైతం సునీతా విలియమ్స్‌విజయవంతంగా పూర్తి చేశారు. గతంలో 2006, 2012లలో రెండుసార్లు అంతరిక్ష యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. కాగా.. ఈ ఇద్దరు నాసా వ్యోమగాములు కేవలం ఎనిమిది రోజుల పర్యటన కోసం అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. కానీ స్టార్ లైనర్ లో సాంకేతిక లోపం కారణంగా, ఇద్దరూ తొమ్మిది నెలల 14 రోజులు అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు.





## భూమి పైకి ఇలా..

2.17 : స్పేస్ క్రాఫ్ట్ భూమికి తిరిగొచ్చే ప్రక్రియ షురూ
2.18 : లీకేజీలు ఉన్నాయా అనే చెకింగ్ పూర్తి
2.35 : కక్ష్య నుంచి విడిపడే ప్రక్రియ మొదలైంది.
2.51 : కక్ష్య నుంచి విడివడే ప్రక్రియ పూర్తయి.. స్పేస్‌క్రాఫ్ట్ కిందకు దిగడం ప్రారంభమైంది.
3.10 : డ్రాగన్ ఫ్రీడమ్ మాడ్యూల్ భూవాతావరణంలోకి ప్రవేశించింది.

అత్యంత వేగంగా ప్రయాణిస్తుండటంతో స్పేస్ ఎక్స్ గ్రౌండ్ స్టేషన్‌తో సిగ్నల్ కట్ అయింది. 3.21కి సిగ్నల్ కలిసింది. అంతరిక్ష కేంద్రం నుంచి అంతరిక్ష నౌక విడిపోతున్న వీడియోను నాసా షేర్ చేసింది. అంతరిక్ష కేంద్రం నుంచి భూమికి తిరిగి రావడానికి 17 గంటలు పట్టింది. క్యాప్సుల్స్ సముద్ర జలాల్లో సురక్షితంగా దిగింది. నాసా సిబ్బంది అక్కడికి చేరుకుని బోట్ల సాయంతో నౌకపైకి తెచ్చి ఒడ్డుకు చేర్చారు.

## లైవ్ టెలికాస్ట్ చేసిన నాసా

భారత కాలమానం ప్రకారం.. బుధవారం ఉదయం 2.15గంటలకు లైవ్ ప్రారంభించింది.
నాసా క్రూ 9 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్ కు సునీత, విల్మోర్ వెళ్లారు.
ఇరువురు నాసా వ్యోమగాములు 290 రోజులపాటు అంతరిక్షంలోనే ఉండిపోయారు.
భూమి ఉపరితలం నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం
అంతరిక్షంలో ఎక్కువ రోజులు గడిపిన మహిళ (59 వ్యోమగామిగా సునీతా విలియమ్స్ రికార్డు)

## వ్యోమనౌక తిరుగు పయనం ఇలా..

క్రూ డ్రాగన్ వ్యోమనౌక హ్యాచ్ మూసివేత: మంగళవారం ఉదయం 8.15కు మొదలు
అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోవడం: ఉదయం 10.15 గంటలకు ప్రారంభం.
భూవాతావరణంలోకి పునఃప్రవేశం కోసం ఇంజిన్ల ఆన్: బుధవారం తెల్లవారుజామున 2.41 గంటలకు.
సాగర జలాల్లో ల్యాండింగ్: తెల్లవారుజామున 3.27 గంటలకు క్యాప్సూల్స్ ఫ్లోరిడా తీరంలో విజయవంతంగా ల్యాండింగ్ అయ్యింది

## 2024 జూన్ 5నుంచి..

2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం వీరు ఎనిమిది రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటి నుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు.



# కొండగట్టులో భక్తుల రద్దీ

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని ముత్యంపేట గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యకేత్రం కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ నెలకొంది. అర్చకులు ప్రత్యేకంగా స్వామిని అలంకరించి పూజలు నిర్వహించారు. కొండపైకి చేరుకున్న భక్తులు ముందుగా తలనీలాలు సమర్పించి, కోనేరులో పుణ్యసాన్నాలు ఆచరించి, ప్రధాన ఆలయం చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిస్తూ, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు పరియేక్షిస్తున్నారు.

# ముల్కనూర్ కేంద్రంగా 30 పడకల ఆస్పత్రిని కేటాయించాలి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 30 రోజుల్లో 30 పడకల హాస్పటల్ కేటాయించకపోతే హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ను ముట్టడిస్తామని మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్, జిల్లా నాయకులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ హెచ్చరించారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ముల్కనూర్ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ముల్కనూరుకు మూడు మండలాలు అక్కన్నపేట్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలకు రవాణా సౌకర్యం కలిగివున్నదని, ఈ ప్రాంతంలో 30 పడకల హాస్పిటల్ ను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య, గండు సారయ్య, గుండెల్లి సదానందం, తీగల రాజు, దొంగల వేణు, లక్కిరెడ్డి మల్లారెడ్డి, దొంగల రాణా ప్రతాప్, బొజ్జపురి పృథ్వీరాజ్, బైరి సదానందం, సిద్ధమళ్ళ రమేష్, పోదేటి బిక్షపతి, ప్రదీప్ రెడ్డి, రాంనగర్ శ్రీకాంత్, సాయి యాదవ్, సోప్పరి నవీన్, అలుగు భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఎరువుల దుకాణం ప్రారంభించిన డీఆర్డీఓ

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ధరణి ఎఫ్పిఓ ద్వారా ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం అందించే స్కీములను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడి చరణ్దాస్, ఎంపీడీవో స్వాతి, తాసిల్దార్ మునీందర్, ఏపీవో చంద్ర దీపక్, డీపీఎం వెంకటేష్, ఏపీఎం రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిధి కొండగట్టు శివారులోని తుమ్మ చెరువు వద్ద 50 సంవత్సరాల వయసు గల ఓ గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైనట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నట్లు, స్థానిక కారోబర్ రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# ఒకే దేశం–ఒకే ఎన్నికపై బీజేపీ అవగాహన

**కలంజ్యోతి, మల్యాల :** దేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణల కార్యశాల కార్యక్రమం మద్దుట్ల గ్రామంలోఒకే దేశంఒకే ఎన్నిక మండల కన్వీనర్ బొబ్బిలి వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాసాల రమేష్ మాట్లాడుతూ జామిలి ఎన్నికలు ఒకే సారి నిర్వహించడం వాళ్ల దేశానికి, రాష్ట్రానికి, ప్రతి గ్రామానికి, వార్డులకు జరిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, మాజీ ఎంపీటీసీ సంఘని రవి, కోకన్వీనర్ కెల్లేటి రమేష్, రమ, బూత్ అధ్యక్షులు పరమేష్, సంకుర్తి తిరుపతి, మల్లేశం, గుగ్గిల గంగారాం, అనిల్, గంగారెడ్డి, చంద్రయ్య, పొన్నం సాయి, హర్షవర్ధన్, శ్రవణ్, నాగరాజ్, మల్లేశం, నక్కా ఆనందం, వకలభరణం మౌర్య, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

6
కలంజ్యోతి
బుధవారం 19.03.2025 General News

### జాతీయ గణన తర్వాత

# ఎస్సీ రిజర్వేషన్లు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** షెడ్యూల్డు కులాల రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచాలన్న ప్రతిపాదనపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రిజర్వేషన్లను పెంచడానికి సహేతుకమైన విధానం పాటించాల్సి ఉన్నందున 2026 జనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఆ జనాభా నిష్పత్తి మేరకు ఎస్సీ రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శాసనసభలో ప్రవేశ పెట్టిన 'షెడ్యూల్డ్ కులాల రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్' బిల్లుపై సీఎం మాట్లాడారు. రిజర్వేషన్లను పెంచడంతో పాటు దామాషా ప్రకారం గ్రూపు 1, 2, 3 కేటగిరీల వర్గీకరణ బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుత రిజర్వేషన్లను పెంచాలంటే సహేతుకమైన విధానం పాటించాల్సి ఉంటుందని చెప్పారు. 2011 జనాభా లెక్కలు మాత్రమే అధికారికంగా అందుబాటులో ఉన్నాయన్నారు. చట్టపరంగా ఎలాంటి చిక్కులు ఎదురుకాకుండా రిజర్వేషన్లు పెంచాలంటే కేంద్ర ప్రభుత్వం 2026 జనాభా లెక్కలు చేపడితే ఆ జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి వీలవుతుందని వివరించారు.షెడ్యూల్ కులాలకు మరింత ప్రయోజనం చేకూర్చే విషయంలో ప్రభుత్వం పారదర్శకమైన కార్యాచరణ చేపడుతుందన్నారు. ఇలాంటి విషయాల్లో భేషజాలు లేకుండా అందరినీ సంప్రదించి వారి అభిప్రాయాల మేరకు ముందుకు వెళుతామన్నారు. షెడ్యూల్డు ఉప కులాల వర్గీకరణ బిల్లు కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియకు శాసనసభ పార్టీలు రాజకీయాలకు అతీతంగా పూర్తి స్థాయిలో మద్దతు పలికినందుకు సభ్యులందరికీ సీఎం ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ సమస్యకు శాసనసభ శాశ్వతమైన పరిష్కారం చూపించడం ఒక చారిత్రాత్మకమైన సందర్భంగా అభివర్ణించారు. వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించిన సీఎం.. మంద కృష్ణమాదిగతో పాటు చాలా మంది 30, 35 ఏండ్లపాటు జరిగిన వర్గీకరణ పోరాటంలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వడం, ఆ కుటుంబాల్లో విద్యావంతులుంటే రాజీవ్ యువ వికాసం పథకం కింద చేయూతనందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీల్లో రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ జరగాలని 2004 లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. సీఎం ఉన్న కాలంలో శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం, ఆ తర్వాత జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ నియామకం, ఆ కమిషన్ నివేదిక, తదుపరి అంశం సుప్రీంకోర్టుకు చేరడం వంటి ఎస్సీ వర్గీకరణ అంశంలో చోటుచేసుకున్న ఘటనల పరిణామక్రమాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఎస్సీ శాసనసభ్యులందరూ ఒక కమిటీగా ఢిల్లీ వెళ్లి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తమ వాదనను బలంగా వినిపించడం, సుప్రీంకోర్టు తీర్పు వెలువడడం, ఆ వెంటనే వంద శాతం అమలు చేస్తామంటూ శాసనసభలో ప్రకటన చేసిన పరిణామాలను వివరించారు.

# కన్నులపండువగా కొమ్మల లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

**కలంజ్యోతి, గీసుకొండ :** మండలంలోని కొమ్మల లక్ష్మీనరసింహస్వామి జాతర వైభవంగా కొనసాగుతుంది. హోలీ రోజు ప్రారంభమైన జాతరను ఇప్పటికే స్వామివారిని నాలుగు లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. ఐదో రోజు స్వామివారికి రథోత్సవం నిర్వహించుచున్నారు. ఈ రథోత్సవానికి లక్షకు పైగా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు వసతులు కల్పించారు. రథోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు రామాచార్యులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురాతన చరిత్ర కలిగిన రథంపై గుట్ట చుట్టూ ఊరేగించారు. కాగా.. ఉగాది వరకు స్వామివారి దర్శనానికి భక్తులు తరలివస్తారు.





### మానవ అక్రమ రవాణా,

# నిరోధంపై అవగాహన




**కలంజ్యోతి, జగిత్యాల :** మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత అక్రమ రవాణా అంశాలపై నివారణ, చట్టాలపై మహిళా సంఘాలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయ సమావేశ మందిరంలలో గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లకు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లకు మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం,సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలు,వాటి నుండి ఎలా బయట పడాలి, మోసపోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అలాంటి నేరాలకు ఎలాంటి చట్టాలు ఉన్నాయి, విధించే శిక్షలపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు., గ్రామీణా పేదరిక నిర్మూలన సంస్థ హైదరాబాద్ మరియు ప్రజ్వల సంస్థ సహకారంతో గ్రామాల్లో ఐకేపీ వి.ఓ.ఏ.ల ద్వారా మానవ అక్రమ రవాణా ఎలా అరికట్టవచ్చు అనే అంశంపై లోతైన అవగాహన మహిళలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం,నేరాలను అరికట్టడంలోసహాయ సహకారాలు అందించాలానే అంశంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని,గ్రామ స్థాయిలో గ్రామ సమాఖ్యలు, వి.ఓ.ఏ.లు, పోలీస్ విభాగం,చైల్డ్ లైన్,సఖి సెంటర్ లాంటి వారితో కలిసి పనిచేసి బాధితులకు రక్షించేందుకు ముందుకు వెళ్లడం జరుగుతుందాని తెలిపారు. జిల్లా సఖి సెంటర్ కేసు సహాయకురాలు శారద.. మానవ అక్రమ రవాణా, లైంగిక అక్రమ రవాణా, భాదితురాలిపై లైంగిక అక్రమ రవాణా ప్రభావం, సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణా తదితర అంశాలు ఎలా జరుగుతున్నాయి, వాటిని ఎలా అరికట్టాలి, ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ మధుసూదన్, డీపీఎం వనజ, ఏపీఎం వి.గంగాధర్, సఖి సెంటర్ నిర్వాహకులు శారద, భాగ్యలక్ష్మి, సీసీలు పి.గంగారాం, బి.రవీందర్, బి. మరియా, పి.విద్యాసాగర్, జి.శ్రీనివాస్, రెండు మండలాల అధ్యక్షురాళ్లు యం.సత్తవ్వ, డి. గంగభావని, సిబ్బంది పద్మ, అశోక్, రెండు మండలాల్లోని అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, వీఓఏలు హాజరయ్యారు.